# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 19-05-2016**

అత్యంత ఎత్తులో నిర్మించతలపెట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు బుధవారం అధికారిక నివాసంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం చైనా ప్రభుత్వ నిర్మాణ రంగ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుతో చర్చలు జరిపారు. గతంలో తాము చైనాలో చేపట్టిన ప్రతిష్టాత్మక కట్టడాలను సిఎంకు వివరించారు. 125 అడుగుల భారీ విగ్రహ ప్రతిష్టాపనకు కావలసిన డిజైన్, ఆర్కిటెక్చర్, నిర్మాణ సమయం తదితర అన్ని సాంకేతిక అంశాలపై సిఎం వారితో చర్చించారు.

ఖర్చుకు వెనకాడకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న విగ్రహ ప్రతిష్టాపన కోసం త్వరలో కమిటీ సభ్యులు చైనాను సందర్శించి అక్కడి నిర్మాణాల తీరును పరిశీలించి ఒప్పందం కుదుర్చుకోనున్నారు. కాగా సిఎం ఆదేశాల మేరకు ఎంపీ బాల్క సుమన్, చైనా ప్రతినిధులను ట్యాంకుబండు వద్దకు తీసుకెళ్ళి అక్కడున్న బాబా సాహెబ్ విగ్రహ నమూనాను, విగ్రహ ప్రతిష్టాపన స్థలాన్ని చూపించుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కడియం శ్రీహరి, లక్ష్మారెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఉపాధ్యక్షులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**